
# సీక్రెట్

## శిలివేరి సూర్యచంద్ర



''రేయ్ మురళీ! నిన్న పెళ్ళి చూపులకె
ళ్ళాంరా. అమ్మాయి చాలా అం. ౦గా,
చక్కని చుక్కలా వుంది. డిగ్రీ ౦
దట. మూడు లక్షల క్యాష్ ప్లస్ కరా
మాగాణి కట్నంగా ఇస్తారట. నా
అమ్మాయి తెగ నచ్చేయటంతో
విషయం మా నాన్నకు చెప్పాను.
ఇంట్లో వారంతా ఆనందపడిపో
యారు.

తొంద
ర్లోనే పెళ్ళి జరగొచ్చు''
సంతోషపడుతూ విషయం
క్లుప్తంగా చెప్పాడు మోహన్.

''ఒకిం
టివాడివి కాబోతున్నందుకు సంతో ం'' అని లటుక్కున
కన్నుకొట్టి, ''సంసార జీవితంలోకి ుగుపెట్టబోతు
న్నావ్ నీకు ఒక్కసారయినా ఆ అను వముందా?
అందులో సక్సెస్ అయ్యావా?'' అ ిగాడు మురళి.
మోహన్ భళ్ళున నవ్వేసి, ''నాకలాంటి ురలవాట్లు లేవురా. భార్యతోనే
మొదటి అనుభవం చవిచూడాలని నా కో . అందుకే నేను ఏనాడూ అడ్డ
దారి తొక్కి అనుభవం పొందే ప్రయత్నం య్యలేదు. అయినా అదేం పెద్ద
ఘనకార్యమా? ఏకంగా వందమంది శత్ర ులను చీల్చి చెండాడే యుద్ధమా?
సింపుల్‌గా నాలుగ్గోడల మధ్య జరిగే సృష్టి ్యం. దానికి అనుభవం అవసరం
లేదు'' అన్నాడు.
''నీలా ప్రగల్భాలు పలికిన మగధీరులు ంతమంది శోభనం గదిలో తెల్ల
మొహాలు వేసినవారున్నారు. భార్యచేత ఛీ ట్టించుకొని అవమానం పాలైన
వారున్నారు. కాబట్టి భార్యతోనే మొదటి ుభవం పొందాలనుకొన్న నీ
నిర్ణయం మార్చుకొని పెళ్ళికి ముందే ఏ ితోనైనా ప్రయత్నించు'' అని
ఒక్కక్షణం ఆలోచించి, ''చంద్రనగర్ వీ ివర్లో చిలకలుంటాయి.

సాయంత్రం మసకచీకటి పడగానే గుమ్మాల వద్ద
కూర్చొని, వయ్యారాలు ఒలకబోస్తూ, సైగలు చేస్తుం
టారు. ఓ రోజు వీలుచూసుకొని ఆ వీధి కెళ్ళు. నీకు
నచ్చిన పిల్లను సెలెక్ట్ చేసుకో. కొత్త అని చెప్పు..''
అంటూ వివరించాడు మురళి.

★ ★ ★

మంచమ్మీద పడుకొని కళ్ళు
మూసుకున్నాడు మోహన్. అతనికి
నిద్ర రావటం లేదు. ఆలోచనలన్నీ
మురళి సలహా చుట్టూ తిరుగుతు
న్నాయి.

ఒక విధంగా ఆలోచి
స్తూంటే
మురళి చెప్పిన సలహా కూడా బాగానే ఉన్న
ట్టుంది. నాటైం బాగోలేక శోభనం రోజు
ఫెయిలయితే... అమ్మో ఇంకేమయినా
ఉందా? ఎందుకైనా మంచిది. వీలు చూసుకొని ఆ
వీధికెళ్ళి రావాలి అని గట్టిగా నిర్ణయించుకున్నాడు.

★ ★ ★

ఆ వీధిలో అరుగులపై కూర్చొని సైగలు చేస్తున్న
లేడీస్ వైపు చూస్తూ తచ్చాడుతున్నాడు మోహన్.
ఇంతలో పాతికేళ్ళ సుందరి మోహన్ దగ్గరికొచ్చి,
''కొత్తా'' అంది.

చీకటిగా ఉండటం వలన ఆమె మొహం- స్పష్టంగా కనపడలేదు.

''ఆ... కొత్తే'' అన్నాడు మోహన్.

''అయితే వంద. రా'' అంటూ మోహన్ చెయ్యి పట్టుకొని లాక్కె
ళ్ళినట్లుగా ఓ గదిలోకి తీసుకెళ్ళి ఆమె మంచమ్మీద కూర్చుంది.
అది మంచమ్మాత్రమే పట్టేంత చిన్నగది. ట్యూబ్‌లైట్ తెల్లటి వెలు
గును విరజిమ్ముతోంది.

అప్పుడా సుందరిని ఎగాదిగా పరిశీలనగా పరిశీలించి, ''నిగనిగలాడే నల్లని
ఒత్తయిన కురులు. విశాలమైన నుదురు, మెరుస్తున్న కళ్ళు, తెల్లగా మిసమిస
లాడుతున్న బుగ్గలు, ఎర్రటి పెదవులు.... వావ్ మనోహరంగా వున్నావ్''
అనేసి ఆమె అందాన్ని తదేకంగా అలాగే చూస్తూ నిలుచుండిపోయాడు,
మంత్రముగ్ధుడిలా.

''ఎంతసేపలా చూస్తావ్... రా'' పైట తీసి

**అడల్ట్స్ ఓన్లీ కథ! A**

కొంచెం విసుగు ప్రదర్శించింది.

మోహన్ ఈ లోకంలోకొచ్చాడు. తమకం త ౹కోలేక గట్టిగా ఆమెను కౌగిలించుకొని మెడమీద ముద్దుల వ కురిపించసాగాడు.

ఆమెలో సహనం చచ్చిపోయింది. ''ఎంతసే ముద్దులు పెడ తావ్. ముందు పని కానియ్. ఈమధ్య రైడింగ్ రీ ఎక్కువైపో యింది. పోలీసులొచ్చారో నిన్నూ, నన్నూ ఇద్ద ీ జైల్లో వేస్తారు. మాకంటే పోలీసులు... జైలు... ఫైను మామ ే. నీకే పరువుపో తుంది. కానియ్, కానియ్, ముందు పని కాని '' అంటూ తొందర చేసింది.

డంగైపోయాడు మోహన్.

అతనిలో ఉత్తేజం కలుగటం లేదు. నిస్సత్తువ ౹వహిస్తోంది. శరీ రంలో రక్తం గడ్డకట్టినట్లు ఎక్కడి అవయవాలు క్కడ బిగుసుకొని పోయాయి. ప్రయత్నిస్తున్నాడు కానీ, ఫలితం ౹పడటం లేదు. ఆయాసపడుతూ రొప్పుతున్నాడు.

''ఆరడుగుల ఎత్తు, అందమైన ఫేసు, బలమై కండలు, ఎందుకూ ? శుద్ధదండగ, లొటు లొటు..'' చీదరి ౹ుకుందామె.

మోహన్ తెల్లముఖం వేసుకొని, లేచి వందనో ౹ ఆమె చేతిలో పెట్టి అవమాన భారంతో బయటపడ్డాడు.

ఆ రోజు నుండి మోహన్ పిచ్చిపట్టినవాడిలా ౹యూరయ్యాడు. ముఖంలో కళ తగ్గింది. మనసులో మునుపటి త్సాహం లేదు. శరీ రంలో హుషారు తగ్గిపోయింది. తన సమస్యను ద్దలకు చెప్పలేక మనసులో కుమిలిపోతున్నాడు.

అమ్మాయికి తను నచ్చానని చెప్పగానే పెద్దలు ౹ంబూళాలు కూడా పుచ్చుకున్నారు. ఇంట్లో వారికి తన ప్రా ౹ గురించి చెబితే వారెంత బాధపడతారో, వారికెంత అవమానమె .. తన కొచ్చిన సమస్యను చెప్పలేక, మనసులో దాచుకోలేక సత ౹తమై చివరకు తన ఫ్యామిలీ డాక్టరయిన త్యాగరాజును కలిసి, తన ౹స్యను గురించి, పూసగుచ్చినట్లు చెప్పి, ''నా పెళ్ళికి ఇంకో నెలు ౹ మాత్రమే టైముంది'' అన్నాడు బేలగా.

డాక్టర్ మరిన్ని వివరాలు అడిగి తెలుసుకొని, ౹మిస్టర్ మోహన్! నీ సమస్య నూటికి నూరుపాళ్ళు నయమవుతు ౹. నయం చేసే బాధ్యత నాది. ఫారిన్ నుండి పవర్‌ఫుల్ ఇంజెక్ష ౹ మందులు తెప్పి స్తాను. వచ్చేనెల ఏడవతేది ఆదివారం రాత్రి ఎని ౹ది గంటలకు క్లిని క్కు రా. అప్పుడయితే పేషెంట్లు పెద్దగా వుండ ౹. ఈ మూడు వారాలు నీ ప్రాబ్లమ్ గురించి నువ్వేమీ ఆలోచిం ౹. మనసులో ఆందోళన పెట్టుకోకు. ఏ సమస్యా లేదని భావి ౹ మునుపటిలాగే ప్రశాంతంగా నిశ్చింతగా వుండు. ఈ లోపు పొ ౹టున కూడా ఏ వేశ్య వద్దకు వెళ్ళకు..'' అని చెప్పాడు.

డాక్టర్ చెప్పిన మాటలతో మోహన్ మనసు క ౹చెం కుదుటప డింది. ఆయన వద్ద సెలవు తీసుకొని ఇంటికొ ౹ తన పనిలో తాను నిమగ్నమైపోయాడు.

ఏడవ తేది రానేవచ్చింది. మోహన్, డాక్టర్‌ను ౹శాడు. డాక్టర్ త్యాగరాజు పది ఇంజక్షన్లు చూపుతూ, ''మిస్టర్ ౹మోహన్! ఫారిన్‌లో డాక్టర్ మిల్లన్ అని నాకు పరిచయమైన ఓ వ్యక్తి ఉన్నాడు ఆయన సహాయంతోనే ఈ ఇంజక్షన్లను తెప్పించగలిగాను. 'బ్రేవో ఫోర్ట్' పే ౹ో పిలవబడుతున్న ఈ ఇంజక్షన్లు సెక్సువల్ వీక్‌నెస్‌కు బ్రహ్మాండంగా ప ౹చేస్తాయి. నేను కూడా కొంతమంది చేత వాడించాను. వారంతా సత్ఫలి ౹లు పొంది ఆనందంగా కాపురాలు చేసుకొంటున్నారు. ఇవి అతి త్వరగా ౹ంటే అరగంట, గంటలోపే ప్రభావం చూపుతాయి. శరీరంలో నూతన ఉత్త ౹న్ని పుట్టిస్తాయి. ఉరకలు వేసే ఉద్రేకాన్ని కల్గిస్తాయి. బ్లడ్ సర్క్యులేషన్‌ను పెంచి కోరికను కలిగి స్తాయి.'' అని చెప్పి రెండు ఇంజక్షన్లు చేసి, ''ఇవి రెండు తీసుకుంటే ఆ పవర్ ఆరు నెలల దాకా ఉంటుంది. తోడుగా రెండు మాత్రలు కూడా వేసుకో'' అని మాత్రలిచ్చాడు డాక్టర్. మోహన్ టాబ్లెట్లు వేసుకొని బయట కొచ్చి కూర్చున్నాడు.

డాక్టర్ గంట తర్వాత మోహన్ వద్దకొచ్చి, ''మోహన్! నువ్విప్పుడు మగధీ రుడివి. ఏ స్త్రీనయినా ఇట్టే సుఖపెట్టగల మగతనం నీలో వుంది. హాస్పిట ల్‌కు ఎడమవైపున ఆరుబై డెబ్బై ఆర్భుగల ఇంట్లో ఓ చక్కని చుక్క నీకోసం

## రొమాంటిక్ గేమ్!

కేవలం ఇద్దరు మాత్రమే, అదీ భార్యాభర్తలు ఆడుకునే అందమైన గేమ్.. రొమాంటిక్ గేమ్! ఈ రొమాంటిక్ గేమ్ ఎలా వుండాలో అమెరికాలోని కొందరు సెక్సాలజిస్టులు ఈ క్రిందివిధంగా సెలవిచ్చారు.




- బెడ్‌రూమ్‌ని మీ రొమాంటిక్ గేమ్‌కు అనుకూలంగా మలుచుకోండి.
- రొమాంటిక్ పెయింటింగ్స్, ఇంకా దంపతులకు ఇష్టమైతే ఆఫ్ నేకెడ్ పెయింటింగ్స్ తగిలించుకోవచ్చు.
- మీ బెడ్‌రూమ్‌లోకి ఎవర్నీ, చివరికి మీ పిల్లలను కూడా రానీయవద్దు. ఇది మీ ఇద్దరి అంతరంగిక మందిరం.
- శృంగారపరమైన సంభాషణలతో రొమాంటిక్ గేమ్ మొదలుపెట్టండి.
- అప్పుడప్పుడూ చిన్న చిన్న 'బెట్'లు కూడా వేసుకోవచ్చు. గెలిచినవారు ఓడినవారి ఆచ్ఛాదనలు తొలగించాలి.
- లైటాఫ్ చేయాలని ఏ ఒక్కరూ పట్టుపట్టవద్దు. మీ ఇద్దరి మధ్యా ఏ అడ్డూ, సిగ్గూ, బిడియం వుండకూడదు.
- ఆర్థిక లావాదేవీల ఊసులు మానేసి, రొమాంటిక్ కబుర్లు చెప్పుకోండి. మీరు చదివిన రొమాంటిక్ స్టోరీస్ గురించో, మీరు చూసిన సినిమాల్లో రొమాంటిక్ సీన్స్ గురించో చెప్పుకోండి.
- మీకిష్టమైన రొమాంటిక్ బుక్స్‌ని భర్త ద్వారా చదివించుకోండి, లేదా మీరు చదివి, వారికి వినిపించండి. రెచ్చిపోక తప్పదప్పుడు.
- తెలుపు శృంగారానికి శ్రేష్టం. మీరు వాడే బెడ్‌షీట్స్, పిల్లో కవర్స్, కర్టెన్స్ తెలుపు కలర్‌లో వుంటే, ఇట్టే రొమాంటిక్ మూడ్ వస్తుంది.
- మల్లెలు, సన్నజాజులు, విరజాజులు వచ్చేకాలంలో వాటిని ప్రతిరాత్రి జడలో తురుముకోండి, శ్రీవారిని రెచ్చగొట్టేవి అవే!
- మీ బెడ్‌రూమ్‌కి అటాచ్‌డ్ బాత్‌రూమ్ కట్టించుకోండి తప్పక. కలిసి జలకాలాడితే వుండే థ్రిల్లే వేరు!

-విశ్లేష

ఎదురుచూస్తోంది వెళ్ళు'' అన్నాడు చిన్నగా నవ్వి.

''సార్! మీరు ఇలా'' డ్యాక్టర్‌ను విస్మయంగా చూశాడు.

డ్యాక్టర్, మోహన్ భుజం తట్టి, ''నేనేం అమ్మాయిల్ని సప్లయ్ చేసే బ్రోకర్‌ని కాదు లేవయ్యా ఇరవై సంవత్సరాల నుండి మీ ఫ్యామిలీ డ్యాక్టర్‌ను. నీకీ మాత్రం సహాయ సహకారమందివ్వకపోతే ఎలా? ఒక డ్యాక్టర్‌గా కాదు, భవిష్యత్తులో నీ కాపురం చక్కగా ఉండాలని కోరుకునే నీ బెస్ట్ ఫ్రెండ్‌లా నీకీ ఏర్పాటు చేశాను'' అని కొన్ని సలహాలు చెప్పి ప్రోత్సహించాడు డ ర్.




మోహన్ ఉరకలు వేసే ఉత్సాహంతో ఆ ఇం తలుపుతట్టాడు. వెంటనే తలుపు తెరుచుకొంది.

''రండి'' అందామె.

వెంటనే లోనికెళ్ళాడు. విశాలమైన గది. మ లో డబుల్‌కాట్, మంచం. పైన ఫ్యాన్ తిరుగుతోంది. ఆమెను తదేకదీక్ష గుడ్లప్పగించి చూస్తున్నాడు.

నక్షత్రాలా తళతళ మెరుస్తున్న కళ్ళు, దాని పండులా నిగారింపు సంతరించుకున్న నునుపైన బుగ్గలు, కోటేరులాం ముక్కు, లేత ఎరుపు రంగులో మున్న పెదవులు, అందాల స్థాయిని లియజేస్తున్న ఉబ్బెత్తుగానున్న పైట... ఓహ్... రంభలా ఉంది.

మోహన్‌లో ఉద్రేకం తారాస్థాయిని చేరుకొంది. అమాంతం ఆమెను గట్టిగా హత్తుకొని మంచమ్మీదకు ఒరిగాడు.

★ ★ ★

మరుసటిరోజు మోహన్, డ్యాక్టర్ వద్దకు వచ్చి ఫీజిచ్చి, ''సార్! మీరిచ్చిన ట్రీట్‌మెంట్ అద్భుతంగా పనిచేసింది. బ్రహ్మాండంగా సక్సెస్ అయ్యాను'' అన్నాడు కృతజ్ఞతగా.

''పిచ్చివాడా! నేను నీకిచ్చినవి నార్మల్ ఇంజక్షన్లు, టాబ్లెట్లు. కేవలం నీలో మనోధైర్యం రావటానికి, ఆత్మవిశ్వాసం పెరగటానికి ఇంజక్షన్లు ఫారిన్ నుండి తెప్పించానని చెప్పాను. నిజానికి నీలో పుంసత్వం పునఃప్రారంభంకావటానికి మందులు, సూదులు అద్భుతంగా పనిచెయ్యటం కాదు. నా మాటలు, 'ఇక మందులు వాడాను, బలహీనత పోతుంది' అన్న భ్రమ, నీ సమస్యను తరిమికొట్టాయి. పత్రికలు, టీవీలు సెక్స్‌ఎడ్యుకేషన్‌ను గురించి ఎంతగా అరిచి గీపెడుతున్నా, ఆ అరుపు అరణ్యరోదన అని చెప్పటానికి నువ్వొక చక్కని ఉదాహరణ' అని మనసులో అనుకొని, రహస్యం లీక్ చేస్తే కథ మళ్ళీ మొదటికే వస్తుందని ఊహించి, ''నాక్కావాల్సింది కూడా నీ సక్సెస్సే మోహన్'' అంటూ అభినందన తెలియజేశాడు డ్యాక్టర్ త్యాగరాజు.

★

కొందరు స్త్రీలలో ఫ్రిజిడిటీ వుంటుంది. దీనికి కారణం వాళ్లకు సెక్స్ పట్ల ఆసక్తి లేదని కొందరంటారు.

- ఎప్పుడూ తల్లిచాటు బిడ్డగా వుండి, ఒక్కసారిగా అత్తారింట్లో కాలుపెట్టేసరికి, అంతా కొత్త అనే ఫీలింగ్.

- సెక్స్ పట్ల సరైన అవగాహన లేకపోవ ం.

# సెక్స్‌లో అనాసక్తి ఉందా?

- అంతర్లీనంగా ఏదో భయం. దానికి తోడు మొదట్నుంచీ సెక్స్ అంటే ఏమిటో తెలియకపోవడం.

- కొందరిలో సెక్స్ పట్ల కోరిక వుండ . వుందని వుండదు. భర్త బలవంతం చేస్తే మొక్కుబడిగా, అనీజీగా పార్టిసిపేట్ చేస్తా . ఇలా మొక్కుబడిగా, ఫోర్స్ వల్ల సెక్స్‌లో పా నడం వల్ల సుఖప్రాప్తి వుండదు. దానివల్ల సెక్స్ పట్ల మరింత భయం పెరుగుతుంది.

- సెక్స్ పట్ల అవగాహన లేనప్పుడు భర్త భార్యను లాలనగా దగ్గరకు తీసుకొని, మెల్లిగా సెక్స్ పట్ల ఆసక్తి కలిగేలా చేయాలి. వీలైతే కౌన్సిలింగ్ ద్వారా ప్రయత్నించవచ్చు.



- పెళ్లయిన కొత్తలో భర్త ఏమాత్రం సున్నితత్వం, నెమ్మదితనం లేకుండా మొరటుగా సెక్స్‌లో పార్టిసిపేట్ చేసినప్పుడు కూడా, సెక్స్ అంటే భయం కలుగుతుంది.

- మాటలు, చేతలు, ముద్దులు, కౌగిలింతల ద్వారా ప్రేమ కబుర్లు చెబుతూ భార్యను అక్కున చేర్చుకొంటే సెక్స్ పట్ల అనాసక్తి వుండదు.

-విశ్లేష